
బాలానగర్ : ఓటర్లను అభ్యర్థిస్తున్న తిరుపతినాయక్

## లక్ష్మారెడ్డి గెలుపునకు కృషి చేద్దాం

బాలానగర్, అక్టోబర్ 30 : జడ్చర్ల నియోజకవర్గ బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి గెలుపునకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సర్పంచుల సంఘం మండలాధ్యక్షుడు తిరుపతినాయక్ అన్నారు. సోమవారం మండలంలోని పెద్దబావితండా గ్రామ పంచాయతీ పరిధిలోని గొరిగడ్డతండాలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతి ఇంటికీ వెళ్లి బీఆర్ఎస్ ఎన్నికల మ్యానిఫెస్టోలోని హామీలను, సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు.

అనంతరం ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే లక్ష్మారెడ్డిని గెలిపించుకోవాల్సిన బాధ్యత ప్రతి కార్యకర్తపై ఉందన్నారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ శంకర్‌నాయక్, వార్డు సభ్యులు, నాయకులు, యువకులు పాల్గొన్నారు.

# జోరుగా ప్రచారం

మిడ్జిల్, అక్టోబర్ 30 : బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ లక్ష్మారెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని బీఆర్ఎస్ మండల ప్రజాప్రతినిధులు, నాయకులు జోరుగా ప్రచారం చేస్తున్నారు. సోమవారం మండలంలోని పలు గ్రామాల్లో ఇంటింటికీ తిరుగుతూ బీఆర్ఎస్ ఎన్నికల మ్యానిఫెస్టోలో ఉన్న పథకాలను ప్రజలకు వివరించారు. పనిచేసే పార్టీకి ప్రజలు అండగా ఉండాలని, కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ సుదర్శన్, జెడ్పీటీసీ శశిరేఖ, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు పాండు, నాయకులు సుధాబాల్‌రెడ్డి, శ్రీనివాసులుగుప్తా, బాలు, జంగిరెడ్డి, ప్రతాప్‌రెడ్డి, జైపాల్‌రెడ్డి, నిరంజన్, శ్రీనివాసులు, సత్యంగుప్తా, శివప్రసాద్, వెంకట్‌సాగర్, లక్ష్మణ్‌పవర్, బంగారు, బీమ్‌రాజు, బాబా, గోపాల్, సురేశ్, ప్రేమ్‌కుమార్, ఆంజనేయులు, రాజు, సుకుమార్, నర్సింహ, వెంకటయ్య, తిరుపతినాయక్, భాస్కర్ పాల్గొన్నారు.


మిడ్జిల్: గ్రామాల్లో ప్రచారం చేస్తున్న నాయకులు

## చర్యలు తీసుకుంటాం

మిడ్జిల్, అక్టోబర్ 30 : గ్రామపంచాయతీల్లో చేపట్టిన పనుల్లో అవకతవకలకు పాల్పాడిన వారిపై చర్యలు తీసుకుంటామని అదనపు డీఆర్డీవో జకియాసూల్తాని అన్నారు. సోమవారం మండల కేంద్రంలో ఎంపీడీవో కార్యాలయం వద్ద ఉపాధిహామీ సామాజిక తనిఖీ నిర్వహించారు. మండలంలోని 24 గ్రామపంచాయతీల్లో ఉపాధిహామీ పథకం కింద 2022-2023 వరకు కూలీల ఖర్చులు రూ.2,60,55,502లు, మెటీరియల్‌కు రూ.36,57,275లు మొత్తం రూ.2.97కోట్లతో చేపట్టిన పనులపై సమీక్ష నిర్వహించారు. పలు పనుల్లో తేడాలు కనిపించడంతో నిర్లక్ష్యం వహించిన వారికి పెనాల్టీతోపాటు రికవరీ చేయాలని అధికారులను ఆదేశించారు. సమావేశంలో జిల్లా ఫైనాన్స్ అధికారి ప్రేమలత, ఏవీవో శృతి, ఎంపీడీవో సాయిలక్ష్మి, ఎంపీవో అనురాధ, ఏపీఎం రాజేశ్, పంచాయతీ కార్యదర్శులు, ఉపాధి హామీ సిబ్బంది పాల్గొన్నారు.

## ఆర్థిక సాయం అందజేత

బాలానగర్, అక్టోబర్ 30 : మండలంలోని నందారం గ్రామానికి చెందిన నర్సమ్మ(52) అనారోగ్యంతో ఆదివారం మృతి చెందింది. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి మృతురాలి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సంతాపం తెలిపి, అంత్యక్రియల కోసం రూ.5వేలు ప్రకటించగా సోమవారం బీఆర్ఎస్ యూత్ వింగ్ మండలాధ్యక్షుడు సుప్ప ప్రకాశ్ కుటుంబ సభ్యులను పరామర్శించి ఆర్థిక సాయాన్ని అందజేశా రు. పరామర్శించిన వారిలో నాయకులు ఉమాకాంత్, హరికిషన్, శ్రీకాంత్, కిషన్‌నాయక్ ఉన్నారు.

## విద్యుదాఘాతంతో వ్యక్తి మృతి

జడ్చర్లటౌన్, అక్టోబర్ 30 : విద్యుదాఘాతంతో ఓ వ్యక్తి మృతి చెందిన ఘటన మండలంలో చోటు చేసుకున్నది. పోలీసుల కథనం మేరకు ఉత్తర్‌ప్రదేశ్ రాష్ట్రానికి చెందిన సత్యేందర్‌కుమార్‌యాదవ్(23) మండలంలోని శంకరాయపల్లితండా సమీపంలో కరెంట్‌షాక్‌తో మృతిచెందాడు. సత్యేందర్‌కుమార్ యాదవ్ కొన్ని రోజులుగా ఉదండాపూర్ జలాశయం వద్ద ఓ కంపెనీలో కాంక్రీట్ మిల్లర్ వాహన డ్రైవర్‌గా పనిచేస్తున్నాడు. ఈ క్రమంలో ఆయన ఆదివారం రాత్రి కాంక్రీట్ మిల్లర్ వాహనం నడిపేందుకు వెళ్లగా ప్రమాదవశాత్తు కరెంటు తీగలు తగలి విద్యుదాఘాతానికి మృతిచెందాడు. సోమవారం మృతుడి కుటుంబసభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

## ఇసుక అక్రమ రవాణాను నియంత్రించాలి

రాజాపూర్, అక్టోబర్ 30 : మండలంలోని ముదిరెడ్డిపల్లి గ్రామ శివారులోని దుందుబీ వాగులో ఇసుక అక్రమ రవాణాను నియంత్రించాలని గ్రామస్తులు కోరుతున్నారు. వాగు నుంచి కొందరూ యంత్రాలతో మట్టిని తొవ్వి ఫిల్టర్ చేసి హైదరాబాద్‌కు తరలించి సొమ్ము చేసుకుంటున్నారని తెలిపారు. వాగు పరివాహక ప్రాంత పొలాల్లో ఇసుక ఫిల్టర్ కోసం భారీ గుంతలు తవ్వి పంటపొలాలను ధ్వంసం చేస్తున్నారని ఆందోళన చెందుతున్నారు. అధికారులు స్పందించి ఇసుక అక్రమ రవాణాను నియంత్రించాలని కోరుతున్నారు.

# లక్ష్మారెడ్డికి మద్దతుగా ప్రచారం

- పేదల సంక్షేమమే బీఆర్ఎస్ మ్యానిఫెస్టో
- కారు గుర్తుకు ఓటేసి లక్ష్మారెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలి
- గ్రామాల్లో విస్తృత ప్రచారం

జడ్చర్ల/జడ్చర్లటౌన్, అక్టోబర్ 30: జడ్చర్ల నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి, ఎమ్మెల్యే లక్ష్మారెడ్డికి మద్దతుగా గ్రామాల్లో సర్పంచులు, నాయకులు, కార్యకర్తలు సోమవారం ఇంటింటికీ తిరుగుతూ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ మ్యానిఫెస్టో కరపత్రాలను పంచుతూ బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరించి ప్రచారం చేపట్టారు. బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి లక్ష్మారెడ్డికి ఓట్లు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. పేద ప్రజల సంక్షేమమే బీఆర్ఎస్ మ్యానిఫెస్టో అని బీఆర్ఎస్ శ్రేణులు ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు. జడ్చర్ల నియోజకవర్గం మరింత అభివృద్ధిలోకి దూసుకెళ్లాలంటే కారు గుర్తుకు ఓటేసి బీఆర్ఎస్ అభ్యర్థి, జడ్చర్ల ఎమ్మెల్యే లక్ష్మారెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. సోమవారం జడ్చర్ల మున్సిపాలిటీ పరిధిలోని పలు వార్డుల్లో ఆయా వార్డుల కౌన్సిలర్ల ఆధ్వర్యంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు ఇంటింటికీ వెళ్లి ఓటర్లను కలిసి బీఆర్ఎస్ మ్యానిఫెస్టో కరపత్రాలను పంపిణీ చేశారు. అసెంబ్లీ ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటేసి జడ్చర్ల ఎమ్మెల్యేగా మరోసారి లక్ష్మారెడ్డిని గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో సర్పంచుల సంఘం జిల్లా అధ్యక్షుడు ప్రణీల్‌చందర్, సర్పంచు లు రామకృష్ణారెడ్డి, బాలసుందర్‌రెడ్డి, హైమావతివెంకట్‌రెడ్డి, ముడాడైరెక్టర్ ఇంతియాజ్‌ఖాన్, మాజీ సర్పంచ్ వెంకటేశ్, నాయకులు గిరియాదవ్, శ్రీనునాయక్ పాల్గొన్నారు.


జడ్చర్ల : లింగంపేటలో ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

### నవాబ్‌పేటలో..

నవాబ్‌పేట, అక్టోబర్ 30 : మండలంలోని కాకర్లపహాడ్, లోకిరేవు, దాయపంతులపల్లి, రాంసింగ్‌తండా గ్రామాల్లో బీఆర్ఎస్ నాయకులు, ప్రజాప్రతినిధులు బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి లక్ష్మారెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరుతూ సోమవారం ఇంటింటి ప్రచారం చేపట్టారు. కార్యక్రమంలో మైసమ్మ దేవాలయ కమిటీ చైర్మన్ పాశం కృష్ణయ్య, మాజీ సర్పంచ్ వెంకటేశ్, నాయకులు మాధవులు, బాలయ్య, సురేందర్‌గౌడ్, రాజు ఉన్నారు.

### ఊర్కొండలో..

ఊర్కొండ, అక్టోబర్ 30 : బీఆర్ఎస్‌తోనే గ్రామాలు అభివృద్ధి సాధ్యమని బీఆర్ఎస్ నాయకుడు జనార్దన్‌రెడ్డి మండలంలోని ఇప్పపహాడ్ గ్రామంలో సోమవారం సర్పంచ్ వనజా బాలస్వామి ఆధ్వర్యంలో గ్రామంలో బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే లక్ష్మారెడ్డికి ఓటు వేసి గెలిపించాలని ప్రచారం చేశారు. కార్యక్రమంలో నాయకులు ద్యాప వీరారెడ్డి, గిరినాయక్, ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, నాయకులు పాల్గొన్నారు.


జడ్చర్ల టౌన్ : 27వ వార్డులో ప్రచారం చేస్తున్న నాయకులు


నవాబ్ పేట : లోకిరేవులో ప్రచారం చేస్తున్న నాయకులు


జడ్చర్ల : కిష్టంపల్లిలో ప్రచారం చేస్తున్న సర్పంచ్ రామకృష్ణారెడ్డి

### అటవీ శివారులో

## ఐటీబీపీ పోలీసుల రిహార్సల్స్

నవాబ్‌పేట, అక్టోబర్ 30 : మండలంలోని కాకర్లపహాడ్, తీగల్‌పల్లి గ్రామాల శివార్లలో గల అటవీ ప్రాంతం పరిసరాల్లో అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో పోలీసు శాఖ ఆధ్వర్యంలో ఐటీబీపీ పోలీసులతో రిహార్సల్స్ నిర్వహించారు. రానున్న అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా ఏఆర్ డీఎస్పీ శ్రీనివాస్ పర్యవేక్షణలో ఏరియా డామినేషన్ రిహార్సల్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా డీఎస్పీ శ్రీనివాస్ మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ఎక్కడైనా ఊహించని అహింసాయుత సంఘటన జరిగితే ఆ ప్రాంతాన్ని పోలీసులు ఎలా స్వాధీనం చేసుకోవాలో అక్కడ రిహార్సల్స్ చేశారన్నారు. కార్యక్రమంలో ఎస్సై పురుషోత్తం, ఐటీబీపీ పోలీసులు పాల్గొన్నారు.


ఐటీబీపీ పోలీసులకు సూచనలు చేస్తున్న ఏఆర్ డీఎస్పీ శ్రీనివాస్

## కాలినడకన యాదాద్రి చేరుకున్న యువ నాయకులు

నవాబ్‌పేట, అక్టోబర్ 30 : కేసీఆర్ హ్యాట్రిక్ సీఎం కావాలని, ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి హ్యాట్రిక్ ఎమ్మెల్యేగా భారీ మెజార్టీతో గెలుపొందాలని కోరుతూ కొల్లూరు గ్రామ బీఆర్ఎస్ యువ నాయకులు సోమవారం యాదాద్రి పుణ్యక్షేత్రానికి పాదయాత్రగా చేరుకున్నారు. కొల్లూరు బీఆర్ఎస్ కమిటీ గ్రామాధ్యక్షుడు రఘుగౌడ్ ఆధ్వర్యంలో యువనాయకులు బాలరాజు, సురేశ్, ఆంజనేయులు, లింగం, ప్రవీణ్, మహేశ్, సురేశ్, బాలు, చందూ, సాయి తదితరులు కాలినడకన యాదాద్రికి చేరుకొని లక్ష్మీనర్సింహా స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు.



యువనాయకులకు స్వాగతం పలుకుతున్న యాదాద్రి భువనగిరి బీఆర్ఎస్ నాయకులు